అల్వాల్‌లోని ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌ను అరెస్టు చేసిన పోలీసులు

పోలీసుల వలయాన్ని ఛేదిస్తూ శంభీపూర్ ఇంటికి బయలుదేరిన కార్పొరేటర్ లలితాయాదవ్

ముందస్తుగా అరెస్టు చేసి బీఆర్ఎస్ నేతలను కీసర పోలీసుస్టేషన్‌కు తరలించిన పోలీసులు

కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఇంటి వద్ద కాపలాగా ఉన్న పోలీసులు

అరెస్టులు అప్రజాస్వామికం

• బీఆర్ఎస్ నేతల గృహనిర్బంధం • ఖండించిన నాయకులు

ఉప్పల్, సెప్టెంబర్ 13 : అక్రమ అరెస్టులు.. ఇంట్లోనే పలువురిని పోలీసులు నిర్బంధించారు. గురువారం అర్ధరాత్రి నుంచే పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నేతల ఇంటికి చేరుకొని, నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ వాదులను అరెస్టు చేశారు. కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, శాంతిసాయిజెన్ శేఖర్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌లను ఇంట్లోనే నిర్బంధించారు.

● మల్కాజిగిరి: అల్వాల్‌లో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా వ్యవహరించి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారన్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని అనడంతో పార్టీ సమావేశాన్ని అయిన ఇంట్లో నిర్వహించడానికి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శంభీపూర్ రాజు ఏర్పాటు చేశారని అన్నారు.

కుషాయిగూడ పోలీస్టేషన్ ఆవరణలో కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ నేతలు, మహిళలు

● నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి దాడులు చేసిన వారిని విడిచిపెట్టి బీఆర్ఎస్ నేతలను రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అరెస్ట్ చెయ్యడం మంచిదికాదని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్ధం పరశురాంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సురేశ్, శ్రీనివాస్, బాలకృష్ణ గుప్తా అరెస్టు చేశారు.

● జవహర్‌నగర్: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి అమానుషమని, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను తిప్పికొడుతామని బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ మండిపడ్డారు. శాంతిభద్రతల విఘాతం కలగకుండా జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌ను తరలించారు.

● శామీర్‌పేట: బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గాంధీ ఆయన అనుచరులు చేసిన దాడికి నిరసనగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు పోలీస్ స్టేషన్ ముట్టడి, వంటావార్పు కార్యక్రమాలను భగ్నం చేసేందుకు పోలీసులు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను ముందస్తు అరెస్ట్ చేశారు. సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు భూమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, భిక్షపతి, నర్సింలు గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు సతీశ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, గోపాల్, రమేశ్, కుమార్, పవన్‌ముదిరాజ్, మహేందర్, చాంద్‌పాషా, తదితరులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

● ఘట్‌కేసర్: ఘట్‌కేసర్, పోచారంలలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తూ,సంఘీభావం తెలుపడానికి వెళుతున్న పోచారం,ఘట్‌కేసర్ మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను ,కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని పోలీస్టేషన్‌కు తరలించారు.ఘట్‌కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఘట్‌కేసర్ పోలీసులు, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ కొండల్‌రెడ్డిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

● కీసర: కీసర మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలను కీసర పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, దౌర్జన్యాలను, మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామన్నారు. మండలంలోని అంకిరెడ్డిపల్లి, నాగారం, అహ్మద్‌గూడ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో నిర్బంధించారు.

● జవహర్‌నగర్: శంభీపూర్ రాజు ఇంటికి బయలుదేరి కార్పొరేటర్ మేక లలితాయాదవ్ పోలీసులు అడ్డుకున్నారు. లలితాయాదవ్ పోలీసుల వలయాన్ని ఛేదిస్తూ శుక్రవారం శంభీపూర్ రాజు ఇంటికి బయలుదేరగా అరెస్ట్ చేసి సూరారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

● ఉప్పల్ : ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయకుండా బీఆర్ఎస్ నేతలను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తేమి కాదని ఎంత అణచి వేసిన ఉప్పెనల లేస్తామన్నారు. అదే విధంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, నాయకులు, మహిళా నేతలు ముందస్తుగా కుషాయిగూడ పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా, రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌ను అరెస్టు చేసిన పోలీసులు

నాచారంలో కార్పొరేటర్ శాంతి, రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్‌ను అరెస్టు చేసిన పోలీసులు

నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

ఘట్‌కేసర్ పోలీస్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

బీఆర్ఎస్ నాయకులను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన జవహర్‌నగర్ పోలీసులు

శామీర్‌పేట పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన నేరేడ్‌మెట్ పోలీసులు

పోలీసులు అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ నేతలు

స్వచ్ఛ ఆటోలు ప్రారంభం

బోడుప్పల్, సెప్టెంబర్13: కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలతో పారిశుధ్య సేవలు మరింత మెరుగుపడుతాయని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. మున్సిపల్ నిధులు రూ.70లక్షలతో కొనుగోలు చేసిన 7 వాహనాలను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కిరణ్‌కుమార్ రెడ్డి, చీరాల నర్సింహ, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

వాహనాలను ప్రారంభిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

అధ్యాపకుడికి ఘన సన్మానం

రామంతాపూర్,సెప్టెంబర్ 13 : పాలిటెక్నిక్ విద్యార్థులకు బోధనలో అత్యుత్తమ సేవలందించినందుకుగాను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఇటీవల రవీంద్ర భారతిలో సన్మానం పొందిన ప్యాకెజింగ్ టెక్నిలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకట్ రెడ్డి ని శుక్రవారం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ వినయకుమార్ , విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు సాయినాథ్, డాక్టర్ చక్రవర్తి, మల్లికార్జున్,రవికుమార్,రమణప్రసాద్,డాక్టర్‌వెంకటరమణ,వినోద్,సూర్యకుమారి,తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రమేశ్‌గుప్తా

కీసర, సెప్టెంబర్ 13: మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కీసరకు చెందిన మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా గెలుపొందారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కార్యాలయం శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరీ దేవస్థానం జగదీర్‌గుట్టలో ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈ ఓటింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్, సెప్టెంబరు 13 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సిహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత నిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. కౌన్సిలర్ లావణ్యహన్మంత్ రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, డీఈ విజయలక్ష్మి, ఆర్వో అర్షద్ అహ్మద్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 13 : దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 15వ వార్డుల్లో రూ. 55 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగమణి, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, డీఈ చిరంజీవులు, కౌన్సిలర్లు మాదిరెడ్డి నరసింహారెడ్డి, సంపన బోలు స్వప్న హరిగౌడ్, సరిత, నాయకులు హరిగౌడ్, అధికారులు ప్రభు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత

ప్రశాంతంగా నిమజ్జనం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 13: మల్కాజిగిరి సర్కిల్ సఫిల్‌గూడ, అల్వాల్ సర్కిల్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. పోలీసులు, విద్యుత్ శాఖ, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని అన్నారు. అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంహెచ్ఓ డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న డీసీ రాజు

అందుబాటులో ఓటరు జాబితా

శామీర్‌పేట, సెప్టెంబర్ 13 : ఓటరు జాబితాలో వార్డులను సరి చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను శుక్రవారం నోటీస్ బోర్డులో పెట్టారు. వార్డుల వారీగా ఓటరు జాబితాను చేయడం జరిగిందని వార్డుల వారీగా ఓటర్ల తప్పిదాలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కారోబార్లు అనిల్‌రెడ్డి, కల్పాణ, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

ఉప్పల్, సెప్టెంబర్ 13 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సీతారాం ఏచూరి మృతి సందర్భంగా ఉప్పల్‌లోని సీపీఎం కార్యాలయంలో పలువురు నాయకులు ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు భీష్మాచారి, ఎండీ గౌస్, ఉపేందర్, పద్మ, వెంకటేశ్వర్లు, ఊర్మిల, ఆంజనేయులు, వెంకటేశ్, ఎల్ల య్య పాల్గొన్నారు. అదేవిధంగా కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ మృతికి జోహార్లు, నివాళులర్పించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 13: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను డీసీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్‌మోహన్, ఏఎంసీ నరసింహారెడ్డి, స్వామి, నారాయణ, ప్రవీణ్, సురేశ్, స్వరూప పాల్గొన్నారు.

అరుదైన చికిత్స

ఉప్పల్: ఉప్పల్‌లోని టీఎక్స్ ఆసుపత్రిలో క్లిష్టమైన మెదడు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. 26 ఏళ్ల యువకుడికి రోజుకు 5-10 సార్లు వచ్చే నిరంతర ఫోకల్ సీసర్స్(మూర్ఛవ్యాధి)తో బాధపడుతు హాస్పిటల్‌లో చేరాడు. మెదడులో ట్యూమర్ గుర్తించి, న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్‌కుమార్ గజ్జల నేతృత్వత్వంలోని వైద్యబృందం 'అవేక్ క్రానియోటమి' అనే ప్రత్యేక శస్త్ర చికిత్సను అందించారు. డాక్టర్ కీర్తికర్‌రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, మిస్టర్ రవీంద్రరెడ్డి సహకారంతో శస్త్ర చికిత్స పూర్తి చేశారు. చికిత్సకు వచ్చేవారికి భద్రత, భరోసాను అందించడమే తమ లక్ష్యమని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ తెలిపారు.

దోభీఘాట్‌ను నిర్మించాలి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 13 : జ్యోతినగర్‌లో దోభీఘాట్‌ను నిర్మించి రజకులకు అప్పగించాలని రజక సంఘం, నాయకులు శుక్రవారం డీసీ రాజును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మల్కాజిగిరిలో నివసిస్తున్న రజక వృత్తిని జీవనోపాధిగా చేసుకుని జీవిస్తున్న రజక కుటుంబాలకు 1985లో జ్యోతి నగర్‌లో దోభీఘాట్‌లు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చారని కొన్ని సంవత్సరాల తర్వాత అది శిథిలావస్థకు చేరుకుందన్నారు. డీసీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రజక సంఘం నాయకులు, కార్యకర్తలు పాండు, కాసర్ల నాగరాజు, రొయ్యల కృష్ణమూర్తి, అజీజ్ , నవీన్ గౌడ్, చంద్రశేఖర్ రావు, గోపి, నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రోత్సవాలు

అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 13 : గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్, శాంతిసాయిజెన్ శేఖర్ దర్శించుకుని పూజలు చేశారు.

శామీర్‌పేట: అలియాబాద్ శ్రీసాయిరామ్ యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ గుడిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గ్రామ మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉప్పల్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ డైమండ్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జన ఊరేగింపును ప్రారంభిస్తున్న కమిషనర్ నాగిరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఘట్‌కేసర్,సెప్టెంబర్13:రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ ఉపయోగ పడుతుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రతాపసింగారంలోని సాయి కుమార్‌కు రూ.60 వేల చెక్కును అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

హిందీభాషా దినోత్సవం

ఉప్పల్, సెప్టెంబర్ 13 : హబ్సిగూడలోని బచ్‌పన్ అకాడమిక్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ చిలుక శివకుమార్, కరస్పాండెంట్ కల్పన, పాఠశాల ఇన్‌చార్జి సంధ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఘట్‌కేసర్,సెప్టెంబర్13: పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రమోద్ కుమార్ తెలిపారు.

ఉప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఏఈ రాంరెడ్డి తెలిపారు. నాచారం ఫీడర్ పరిధిలో, ఎన్‌జీఆర్ఐ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పీర్జాదిగూడ: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బుద్దానగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో, బుద్దానగర్, మల్లికార్జున్‌నగర్‌తో పాటు కెనరానగర్ 33/11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ హరినాథ్ తెలిపారు.

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నాగారం విద్యుత్ ఏఈ కామేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

మేడ్చల్, సెప్టెంబరు 13 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్, చంద్రానగర్, ఎంఆర్ఆర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, సెవెన్ టెంపుల్స్ వెనుకాల, కృప కాంప్లెక్స్ తదితర ప్రాంతాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు పట్టణ ఏఈ శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ బాలాజీనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలకు తొలగింపు, విద్యుత్ స్తంభాల మరమ్మతు దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ నరేందర్ సింగ్, తండ్రి: మోహన్ సింగ్, నివాసం: ఇంటి నెం. 15, స్టాఫ్ రోడ్, డైమండ్ పాయింట్, వాహబ్ నగర్, సికింద్రాబాద్ గారికి మేడ్చల్ జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 286 & 287లో ప్లాట్ నెం. 57 & 58, విస్తీర్ణం 400 గజాల స్థలం కలదు. దీనికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 70 & 71, పడమర: 25 ఫీట్ల రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం. 59, దక్షిణం: ప్లాట్ నెం. 56 కలవు. ఇట్టి ప్లాట్లకు సంబంధించిన దస్తావేజు 8715/1992, సబ్-రిజిస్ట్రార్ మేడ్చల్ గలది పోయినది. ఇతరులు ఎవరైనా ఈ దస్తావేజు ద్వారా ఎలాంటి క్రయ విక్రయాలు జరిపినా చెల్లనేరదు. పై నెంబర్లుగల దస్తావేజులు దొరికినా, ఇట్టి ప్లాట్‌పై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు ఉన్నా ఈ క్రింది అడ్రస్‌కు 7 రోజులలో తెలుపగలరు. తరువాత వచ్చే ఆక్షేపణలు స్వీకరించబడవు.

సం/- ఎల్.నరేష్ బాబు, అడ్వకేట్
ఇంటి నెం. 4-70/16, ఈస్ట్ గాంధీనగర్, నాగారం, కీసర మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా,
సెల్: 9177558183.